
# ఆవు తోలు

మూలం: శ్రీపింపుకాళే వాల్మీకి
అనువాదం: దండమూడి మహీధర్



కర్రిగాడు, ఎర్రిగాడు ఎక్కడ చచ్చారో ఏమో పొద్దుటి నుంచిఎంత వెదికినా కన్పించనేలేదు. రామయ్య పంతులు గారి ఆవుకాస్తా ఊళ్ళో రచ్చబండకు దగ్గర్లో వున్న గోతిలో పడి చచ్చిపోయింది. పంతులుగారి నౌకరు రాముడు తెల్లవారు ఝామున పాలుపితుకుదామని చావిటి దగ్గర నుంచి ఇంటకి తోలుకెళ్తుంటే చీకట్లో కాలుజారి గోతిలో పడి హరీ అన్నది. పెద్ద అనర్థం జరిగి పోయింది. ఆ చచ్చిన ఆవును వెంటనే అక్కడ నుంచి తొలగించాలి. ఊళ్ళో ఏ జంతువు చచ్చినా వాటిని తొలగించే పని కర్రిగాడు, ఎర్రిగాడు ఎప్పటి నుంచో చేస్తూ వస్తున్నారు.

బతికి వున్నంతవరకూ ఆవును అందరూ ఆదరించారు.ఇప్పుడది చనిపోవడంతో –దాన్ని అంటుకోవడం అలావుంచి దానిదగ్గర నిలబడాలన్నా కష్టంగా వుంది– దుర్వాసన భరించలేక పోతున్నారు.

కర్రిగాడు, ఎర్రిగాడు ఎక్కడచచ్చారో ఏమో పొద్దుటినుంచి ఎంత వెదకినా కన్పించనే లేదు. రాముడు ఆరెండిళ్ళకూ ఎన్ని సార్లు వెళ్ళినా వాళ్ళు రాలేదనే చెబుతున్నారట – వాళ్ళ ఆడంగులు!

ఇవ్వాళ్ళ వాళ్లిద్దరికీ ఎక్కడలేని గుర్తింపు వచ్చేసింది ఎవరినోట విన్నా వాళ్ల పేర్లే విన్పిస్తున్నాయి ఆవు ఊరి నడిబొడ్డున చచ్చి పోయిందేమో వాసన భరించడం కష్టంగా వుంది. అందుకే ఊళ్ళోని జనం వాళ్ళిద్దరినీ నోటి కొచ్చినట్టు శాపనార్థాలు పెడుతున్నారు.

ఒక్కసారిగా సూర్యుడు నెత్తిమీద కొచ్చాడు. రామయ్య పంతులుగారు అరుగు మీద కుర్చున్నవాడల్లా మొహంచాటంత చేసుకొని పై పంచ దులుపుకొని లేచి నిల బడ్డారు. కర్రిగాడు, ఎర్రిగాడు, ఎదురుగా నడుచుకుంటూవస్తున్నారు. కళ్ళు లోతుకు పోయి, పీక్కుపోయిన మొహాలతో, బక్కచిక్కి చిరిగి, చీలికలైన ధోవతి బనీయన్లు వేసుకొని ఆవు శవందగ్గిరకొచ్చి నిలబడ్డారు– జీవచ్ఛవాలు లాగా! ఎర్రిగాడి చేతిలో పొడుగాటి లావుపాటి బొంగొకటి వుంది.

'ఎక్కడ చచ్చార్రా పొద్దుటినుంచి? మా రాముడు మీ ఇళ్ళ చుట్టూ కాళ్ళరిగిపోయేటట్టు తిరిగాడు. ఈ ఆవు పొద్దుటినుంచి చచ్చి ఇట్టాపడివుంది గదా? మీ అబ్బలు ఎవరు తీస్తారనుకున్నార్రా? ధౌర్భాగ్యుల్లారా? పంతులు గారుమండి పడ్డారు వాళ్ళమీద!

వాళ్ళిద్దరిలో ఎవరూ ఏమీ మాట్లాడ లేదు. కర్రిగాడు భుజానికి తగిలించుకున్న లావుపాటి తాడుక్రిందపడేసి చచ్చిన ఆవు కాళ్ళను దగ్గరగా చేర్చి కట్టడం మొదలు పెట్టాడు ఆకాళ్ళుఒక పట్టాన అలివికి రాలేదు. ఎలాగో బిగుతుగా లాగి కట్టి తాడు రెండోకొనను ఎర్రోడి వైపుకు విసిరేశాడు. ఎర్రోడు ఆవు వెనకవైపు రెండుకాళ్ళను గట్టిగా కట్టేసి– మధ్యలో బొంగుదూర్చమని సైగ చేశాడు.

గ్రామంలోని చిన్న పెద్దా, ఆడామగా.

అందరూ ఆ తమాషా చూడ్డానికి పోగయ్యారు. వాళ్ళిద్దరూ అవును ఎత్తుకొని పల్లకీ మోసే బోయీల్లాగా లయప్రకారం అడుగులేసుకుంటూ ముందుకు సాగిపోయారు.

ఊరికి ఆగ్నేయంగా కాలవొకటి వుంది దాంట్లో వర్షాకాలంలో తప్పిస్తే మామూలు రోజుల్లో నీళ్లు ఎప్పుడూ ఉండవు. ఆ ఆవును వాళ్ళు అక్కడకు మోసుకెళ్ళి కింద పడేశాయి. ఆ బరువు అక్కడదాకా మోసేప్పటికే వాళ్ళుబాగా అలిసి పోయారు. ఇద్దరూ కిందచతికిలబడి కూర్చుండిపోయారు. కర్రిగాడు జేబులోంచి చివరి బీడీ బయటకితీశాడు. దాన్ని వంతుల ప్రకారం ఇద్దరూ త్రాగుతూ కూర్చున్నారు. ఆవు శవంతో పాటు ఊళ్లోనుంచి నాలుగైదుకుక్కలు కూడా వాళ్లతో అక్కడి కొచ్చి అటూఇటూ తిరుగుతున్నాయి. ఎర్రిగాడు వాళ్లను ఒక కంట కనిపెట్టి వున్నాడు కర్రిగాడు లేచి తాడు విప్పేశాడు.

ఎర్రిగాడు చిన్నకొడుకు చేతిలోనుంచి కత్తితీసుకుంటూ– ఒరేయ్ చిన్నాడా! నువ్విక ఇంటికెళ్ళిపో! మేం ఇక్కఢనుంచి పట్నం వెళ్ళిపోతాం. వచ్చేటప్పుడు బియ్యం మిరప కాయలూ తెత్తనని మీ యమ్మతో చెప్పు! పో! అని అన్నాడు.

కర్రిగాడు ఎర్రిగాడి చేతిలో నుంచి కత్తి తీసుకొని వేలితో దానిపదును పరీక్ష చేసి చూశాడు. తక్కువనిపించిందేమో కాలవలో వున్న రాతిబండమీదికెళ్ళి కూచొని దానికి పదును పెట్టడం మెదలు పెట్టాడు.

ఎర్రిగాడు ఆవు మొహందగ్గర మెదలు పెట్టి పొట్ట వీపు చీల్చేశాడు వాళ్ళిద్దరూ తోలు వలవటంలో సిధ్ధహస్తులు. పశువు ఎటువంటిదైనా సరేఅరటిపండును ఒలిచినట్టు ఒలిచేస్తారు.... గీత గీసినట్టు ఒక లైను ప్రకారం లాగేస్తారు...ఎక్కడా తబిసీలురాదు. కోతలో కొంచెం అటూ ఇటూ అయిందంటే ధరలో కోత పడిపోతుంది. ఈ కళానైపుణ్యాన్ని వాళ్లిద్దరూ వాళ్ళ అయ్యల దగ్గర నేర్చుకున్నారు.

ఇంకా సగం పనికూడా పూర్తికాలేదు. ఇద్దరూ చెమటతో తడిసిపోయారు. ఆకాశంమీద గద్దలు గుంపులు గుంపులుగా ఎగురుతున్నాయి కిందేమో కుక్కలు పైన గద్దలు ...పని చేసుకుంటూనే ఇద్దరూ మధ్య మధ్యలోకేకలేస్తూ వాటిని అదిలిస్తున్నారు.

తోలు ఒలవటానికి చాలాసేపు పట్టింది. తోలు తీసుకుని ఆవుశవం దగ్గర్నుంచి కాస్త అవతలికి తొలిగారోలేదో-గద్దలు అరుస్తూ దానిచుట్టూ మూగాయి.

వాళ్ళిద్దరూ ఆవుతోలును నేలమీద పరిచారు- దానికంటుకున్న రక్తం ఎండి పోవాలని! వాళ్ళుబాగా అలిసిపోయారు. తాగుదామంటే బీడీలు కూడా లేవు. కొందామంటే ఇద్దరిలో ఎవరిదగ్గరా ఎర్రని ఏగాణీ లేక పోయె! తోలును చుట్టగా చుట్టి ఒకచిరిగిన పాత దుప్పటిలోమూటలాగా కట్టారు కర్రిగాడు మూట ఎర్రిగాడి నెత్తిమీద పెట్టాడు. ఇద్దరు రోడ్డుమీదకొచ్చి వంతెన సపటామీద కూర్చున్నారు.

ఎర్రిగాడు తోలున్నమూటను గట్టు మీద పెట్టాడు. పట్నంవెళ్ళటానికి ఏదైనా వాహనం దొరుకుతుందేమోనని చూడటం మొదలుపెట్టారు. బస్సులో ఈ తోలుమూటను పెట్టుకోనివ్వరు. ఈ వాసనకు ప్రయాణీకులు గగ్గోలుపెడతారు. ఏదైనా జీప్‌గాని, గుర్రపు బండిగాని దొరికితే బాగుండునని వాళ్ళు చూస్తున్నారు.

సాయంత్రం అయింది. దూరంగా జీపు ఒకటి కన్పించింది. లేచి నిలబడ్డారు– ఆపుదామని! జీపు చాలాస్పీడుగా వెళ్ళిపోయింది ఆ స్పీడుకులేచినదుమ్ముతో వాళ్లిద్దరూ ఉక్కిరి బిక్కిరి అయిపోయారు.

ఇద్దరూ నోటికొచ్చినట్టు నాలుగు తిట్టారు - జీపు ఆగనందుకు.

మళ్ళీ ఇద్దరూ వంతెనగోడమీద కుర్చున్నారు. ఇంతలోనే ఊళ్లోకి వస్తున్న ఆవుల గుంపొకటి కన్పించింది. దుమ్మురేపుతూ, అంబాఅంటూ మెడలోకట్టిన చిరుగంటలు గలగల మోగించుకుంటూ వస్తున్నది గొల్ల గోపయ్య ఆవులమంద! గోపయ్య మందకు మంచిపేరుంది. ఊళ్ళో అందరూ తమ పశువుల్ని ఈయన మందకే తోలుతూ వుంటారు. రోడ్డు మీద పోయే వాహనాలను కనిపెడుతూ మందను జాగ్రత్తగా, పక్కగా తొలుకెళ్లటంలో గోపన్న చాలా శ్రద్ధ తీసుకుంటాడు. వస్తున్న ఆవుల మందను చూసి కర్రిగాడు, ఎర్రిగాడు

**వాళ్ళిద్దరూ తోలు వలవటంలో సిద్ధహస్తులు. పశువు ఎటువంటిదైనా సరే అరటి పండును ఒలిచినట్టు ఒలిచేస్తారు. గీత గీసినట్టు ఒక లైను ప్రకారం లాగేస్తారు. ఎక్కడా తబిసీలు రాదు.**

★ స్త్రీ తన అబలత వల్ల ఆసహాయతవల్ల కన్నీళ్ళతో, రోదనంతో పురుష హృదయాన్ని కరిగించి జయించాలిగాని, ధిక్కరించిందా, ప్రశ్నించిందా జగద్విరోధి అవుతుంది.

★ ఎక్కడో తప్ప సాధారణంగా పురుషుడు వొచ్చి తన చూపులతో మేల్కొలిపితేనేగాని మొదటిసారి స్త్రీత్వం నిద్రలేవదు.

– చలం

## విలక్షణ వీణాసమారోహ

భోపాల్ లో ఉస్తాద్ అల్లావుద్దీన్ ఖాన్ సంగీత అకాడమి ఇటీవల విలక్షణమైన వీణా సమారోహను నిర్వహించింది. భారతీయ సంగీత ప్రపంచంలో వీణకున్న ప్రాముఖ్యతను గుర్తించిన ఉస్తాద్ అల్లావుద్దీన్ ఖాన్ సంగీత అకాడమీ డైరెక్టర్, సంతూర్ విద్వాంసుడు ఓంప్రకాష్ చౌరాసియా ఈ వీణా సమారోహని ఏర్పాటు చేశారు. భారత్ భవన్, దక్షిణమధ్య ప్రాంతీయ సాంస్కృతిక కేంద్రం, ఉత్తరమధ్య ప్రాంతీయ సాంస్కృతికకేంద్రం, ఇందిరాగాంధీ రాష్ట్రీయ మానవ సంగ్రాలయ ఈ వీణా సమారోహ నిర్వహణకు సహకరించాయి.మూడురోజుల పాటు జరిగిన ఈ వీణా సమారోహలో దేశం నలుమూలలనుండి వచ్చిన అనేక మంది ప్రముఖ సంగీతజ్ఞులు పాల్గొన్నారు.

వీణా సమారోహ ను రుద్రవీణ విద్వాంసుడు అసద్అలీఖాన్, కర్నాటక వీణా విద్వాంసురాలు ఇ. గాయత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

వీణ ప్రాముఖ్యతను వివరిస్తూ కల్యాణి రాగంలో కూర్చిన ' శ్రీ వీణా నమస్తే' కృతిని ఆర్.ఎస్. నందకుమార్ ఆలపించారు. ఉత్తరభారతదేశానికి చెందిన రుద్రవీణ విచిత్ర వీణ,దక్షిణ భారతదేశానికి చెందిన సరస్వతీ వీణ(గోటు వాద్య)గురించి సమారోహ లో పలువురువక్తలు సోదాహరణంగా వివరించారు.

–కృతి

లేచి నిలబడ్డారు ఆవులన్నీ ఇళ్లకు వెళ్ళే సంతోషంలో గబగబా నడుస్తున్నాయి. కర్రి గాడికి, ఎర్రిగాడికి కూడా తొందరగానే వుంది పట్నంలో ఈ తోలు అమ్ముడు బోతేగాని ఇద్దరిళ్ళల్లో పిల్లిలేవదు. ఇంట్లోకి కావలసినవి కొద్దికొద్దిగా నన్నా తెస్తేనేగాని ఇల్లుగడవదు. రెండుమాసాలనుంచి చాలా కష్టంగావుంది. ఇప్పటికి ఈ పంతులుగారి ఆవు పుణ్యమా అంటూ నాలుగు డబ్బులు కళ్లజూడబోతున్నారు.

ముందునుంచి సాగిపోతున్న ఆవుల మందను చూస్తూ – ఏం పిదప కాలమో ఈ మధ్య పశువులు చావటమే తగ్గిపోయింది! అన్నాడు తుపుక్కున ఉమ్మేస్తూ!

'కొత్తగా ఏమంటూ మన ఊళ్ళోకి పశువులడాక్టరు వచ్చేడో – మనకు పస్తు లుండాల్సినగతి పట్టింది. అన్నాడు ఎర్రిగాడు– కర్రిగాడికి వత్తాసుగా!

అవును ఊళ్ళోకి పశువులుడాక్టర్ వచ్చేక వీళ్ల వృత్తిదెబ్బతినిపోయింది. వేరే ఇంకో ఆదాయంలేకపోవటంవల్ల తినీతినక కాలం గడిపేస్తున్నారు. ఊళ్ళోవున్న కోమటాయన అప్పివ్వటం మానేశాడు. ఏం చూసి ఇస్తాడు.? ఆదాయంఅంటూ ఒకటి నిఖరంగా ఉంటేగదా? ఒకటోఅరో ఏదైనా పశువుచస్తేగాని నాలుగు డబ్బులు దొరకవు.

'ఒరేయ్ ఎర్రిగా! మనమీ వృత్తి మానెయ్యాలిరా!అన్నాడు కర్రిగాడు.

ఏం? ఎందుకు? మరి చచ్చిన గొడ్లను ఊరిబయటకి లాగేదెవరు? ఎర్రిగాడు అడిగాడు!

ఏమో!మనం మాత్రం లాగొద్దు! ఈ పనిలోమనకు ఏంగిట్టుబాటుందిరా?


కొంచెంసేపాగి– 'పోయినసారి తోళ్ళ షావుకారునాతోఏమన్నాడోతెలుసా! పొట్లం ఒకటి చేతికిస్తూ? అని అన్నాడు కర్రిగాడు!

ఏమన్నాడు?

ఈ మందు పొట్లాం– పశువులకు తినిపించా వంటే చచ్చివూరుకుంటాయి. పశువుల డాక్టర్ ఏమీచెయ్యలేడు. అని అన్నాడు– దొంగవెధవ! పక్కాచోర్!

రెండుమూడు జీపులు ఖాళీగానే వెళ్లాయి, చెయ్యెత్తినా ఆపలేదు. పొద్దు కూకుతున్నది. పట్నం వెళ్ళిరావటానికి చాలాసేపు పడుతుంది. ఎప్పుడెళ్లాలి? ఎప్పుడు రావాలి? కర్రిగాడికి మరీ చిరాకుగావుంది. ఖాళీగా వున్న రోడ్డువైపు చూస్తూ– 'ఒరేయ్ ఎర్రిగా!మనం ఈ ఊరినుంచి వెళ్లిపోదాంరా! ఏ హైదరాబాదో, విజయవాడో వెళ్తే ఏదోఒక పని దొరక్క పోదు. అక్కడక్కడా చాలా పెద్దపెద్ద మిల్లులున్న యంట! చంద్రయ్య కొడుకు చెప్పాడు. ఊళ్లో చిన్న..పుడు వాడి వంటిమీద గుడ్డ వుండేది కాదు. మొన్నవచ్చినప్పుడు చూశావుగా లాగూచొక్కా ఏసుకొచ్చాడు– జుట్టు పొడుగ్గా పెంచు కున్నాడు. చేతికి గడియారం పెట్టుకున్నాడు...అనికర్రిగాడు చెబుతుంటే ఎర్రిగాడు బుర్రకు ఒక్కటికూడా ఎక్కటంలేదు...వాడిబుద్ధాడిని గురించిన ఆలోచనల్లో వాడున్నాడు. ..

ఊళ్ళో వున్న బడి పక్కగా వెళ్తూ ఎర్రిగాడు ఎన్నో సార్లు అనుకున్నాడు - వాడి చిన్నాడు కూడా అక్కడ పద్యాలు చదువు కుంటూ ఎక్కాలు అప్పజెబుతూ వుంటే చూడాలని ఎంతో కోరికగా ఉంది. మాష్టరుతో



మాట్లాడి పెట్టాడు. రెండు జతలు బట్టలు కుట్టించి వచ్చే ఏడాది ఎట్టాగయినా స్కూల్లో చేర్పించాల్సిందేనని గట్టి పట్టుదలగా వున్నాడు.

పొద్దుకూకింది పట్నం వైపు వెళ్ళే జీపుగాన్నీ, లారీగానీ ఏదీ రావటం లేదు. ఇంతవరకు వచ్చిన వాటిల్లో ఒక్కటీ ఆగలేదు. ఇద్దరికీ విసుగ్గా ఉంది. చాలాకాలం తరువాత ఈ అవకాశం దొరికితే - పట్నం వెళ్ళే మార్గం కన్పించడం లేదు. ఎక్కువ సేపుంటే తోలు కుళ్ళిపోయే ప్రమాదం లేకపోలేదు. ఏం చేయాలో పాలుపోక అట్లాగే కూచున్నారు.

ఇంతలో పొలాల మధ్య నుంచి వచ్చే బళ్ళబాటలో ఆవుదూడ ఒకటి అంబా అని అరవటం విన్పించింది. గొల్లగోపన్న ఆవుల మంద నుంచి తప్పిపోయిందేమో ! చెంగనాలు తీస్తూ పరుగెత్తుకుంటూ రోడ్డు మీదికి వచ్చింది ! అప్పుడే పట్నం వైపు వెళ్ళే జీపొకటి వస్తూ దానికి తగిలింది. అరుస్తూ పక్కకు తప్పుకోవటంతో బతికిపోయింది.

జీపు ముందు కెళ్ళి ఆగింది ఎర్రిగాడు జీపు దగ్గరికి పరుగెత్తుకుంటూ వెళ్ళాడు. ప్రమాదాన్ని కనిపెట్టి జీపు డ్రైవర్ వెంటనే స్టార్ట్ చేసి ముందుకు సాగిపోయాడు ఎర్రిగాడు జీపు డ్రైవర్‌ని తిడుతూ నిలుచుండి పోయాడు.

ఆవుదూడ దగ్గిరకెళ్ళి కర్రిగాడు పరీక్షగా చూశాడు. తలకు బాగా దెబ్బ తగిలింది. దీని వీపు సవరిస్తూ ఎర్రిగాడి వైపు చూసి - 'ఇదుగో ! దీని తలకు మంచి దెబ్బే తగిలింది .. ఏదో ఒకటి చెయ్యపోతే చచ్చిపోతుందో ఏమో ! వచ్చి కాస్త చూడు !' అని అన్నాడు.

ఎర్రిగాడు వచ్చి ఆవుదూడకు తగిలిన దెబ్బ చూసి ఎక్కడైనా నీళ్ళు దొరుకు తాయోమోనని వాగు వైపుకు, అక్కడినుంచి పొలాలవైపుకు వెళ్ళి చూశాడు. నీళ్ళెక్కడా ధొరకలేదు. తిరిగొచ్చాడు. కుక్కలు ఆవు ఎముకల మీద బడి కుస్తీపడుతున్నాయి.

ఎర్రిగాడికి ఏం చేయాలో తోచలేదు. ఆవు దూడ బాధకు అదే పనిగా అరుస్తున్నది. కర్రిగాడు దాని బాధ చూడలేక 'ఎర్రిగా! పరుగెత్తుకుంటూ ఊళ్ళోకెళ్ళి పశువుల డాక్టర్‌ని తీసుకొస్తావా ?' అని అన్నాడు.

'డాక్టరొచ్చి ఏం చేస్తాడురా నీ పిచ్చి గాని ! చాలా రక్తం పోయింది', అన్నాడు ఎర్రిగాడు.

'నువ్విక్కడే ఉండు ! నే వెళ్ళి డాక్టర్‌ని తీసుకొస్తా !' అని అంటూ ఊరివైపుకు బయలుదేరాడు. అక్కడికి వూరు కోసెడు దూరంలో వుంది. చీకటి పడింది. దూరంగా ఊళ్ళో నుంచి మిణుకు మిణుకుమంటూ దీపాలు కన్పిస్తున్నాయి.

కర్రిగాడు పదిగజాలు వెళ్ళాడో లేదో ఎర్రిగాడు దగ్గరగా కేకేస్తూ 'ఒరేయ్ ! దూడను దేవుడెత్తు కెళ్ళాడు ! కదలటం మానేసింది అని బాధగా అన్నాడు.

కర్రిగాడు వెనక్కు వచ్చి దూడ మీద చెయ్యి వేసి చూశాడు. ఇద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకుంటూ ఉండిపోయారు. ఇద్దరి మధ్యా మౌనం చోటు చేసుకుంది.

కర్రిగాడు లేచి నిల్చుంటూ - 'ఓరేయ్ ఎర్రిగా ! నువ్విక్కడ ఉండు ! నేను ఊళ్ళోకెళ్ళి ఆవుదూడ సంగతి చెప్పి వస్తా !' అని అన్నాడు.

చెంగనా వేసుకుంటూ వచ్చిన ఆవు దూడ చూస్తూండగానే వాళ్ళ ముందే చచ్చి పోవడం - వాళ్ళ మనసుల్ని కదిపివేసింది. ఇద్దరూ ఇందుకు ఎంతగానో బాధ పడ్డారు.

వంతెన గోడ మీద పెట్టిన ఆవు తోలు మూట వైపు కర్రిగాడు ఒక సారి చూశాడు. అది కొంచెం వాసన కొడుతున్నది. దీర్ఘంగా ఒక్కసారి నిట్టూర్చి వాడు గ్రామం వైపుకు బయలుదేరి వెళ్లిపోయాడు - గొల్ల గోపన్నకు, ఆవుదూడ చచ్చిన సంగతి చెబుదామని !

## 'ఏడు తరాల' బాధ!

అనువాదాలే అయినా, తెలుగువాడి సొంత రచలన్నంత బలంగా స్థిరపడిన విదేశ సాహిత్యం కొంత వుంది. శరత్, ఠాగూర్ తెలుగువాళ్ళే అన్నంత ముద్ర పడింది. అలాగే 'ఏడు తరాలు'(అలెక్స్ హేలీ నవలకి సహవాసి అనువాదం) తెలుగు నవలేకదా అనుకుంటాం. ఆ కధలో వున్న నేటివిటి వొక కారణమైతే, అనువాదకుడి శైలి మరో బలమైన కారణం. అలాంటి ఏడుతరాల్ని రంగస్థలం మీద ప్రదర్శించి తెలుగువాడికి మరింత దగ్గిరగా తీసుకువచ్చారు హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటి థియేటర్ ఆర్ట్స్ విద్యార్థులు.

రంగస్థల నిపుణులు డి.యస్. యన్. మూర్తి పర్యవేక్షణలో పెద్ది రామారావు రూట్స్ కి నాటికరూపం ఇచ్చారు. ఆ ఇద్దరి కృషికి ఏ మాత్రం తగ్గని విధంగా మిగిలిన నటీనటులు రూట్స్ కి అక్షరాలా జీవం పోశారు. ముఖ్యంగా కుంటి పాత్రలో నటించిన నటుడు ఆ పాత్రకి పూర్తి న్యాయం చేశారు. అలాగేకొన్ని సన్నివేశాలు కూర్పు ఈ నాటిక విజయవంతం కావడానికి దోహదపడ్డాయి. అణచివేత, హింసకి సంబంధించిన దృశ్యాలు ప్రేక్షకుల మనో ఫలకాలపై చెరగని ముద్రవేశాయి. ఇదే సందర్భంగా అకిరా కురోసవా సినిమా రాషోమన్‌ని రవీంద్రభారతి వేదిక మీద విద్యార్థులు ప్రదర్శించారు. ఈ నాటిక అనుకున్నంత విజయం సాధించక పోయినా ప్రయత్నం బావుందని ప్రశంసలు లభించాయి. తెలుగు నాటికకి మరింత బలాన్ని చేకూర్చడానికి ఇలాంటిప్రయోగాలు వుపయోగ పడ్తాయనడంలో సందేహంలేదు.

